క్లుప్తంగా

ఆకట్టుకున్న సంగీత ప్రతిభ...



సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన సంగీత శిక్షణా సంస్థ ముజిగల్ అకాడమీ నిర్వహిస్తున్న సంగీత దినోత్సవ వేడుకలు శనివారంతో ముగిశాయి. కూకట్‌పల్లిలోని అకాడమీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా పలువురు టీనేజర్లు పాల్గొని తమదైన శైలిలో విభిన్న రకాల వాయిద్య పరికరాలను పలికించడంతో పాటు పాటలు పాడారు. కార్యక్రమానికి హాజరైన సినీ నేపథ్య గాయకులు సాయి శ్రీ చరణ్, సాయి వల్లి శివాని వారితో కలిసి పాడి సందడి చేశారు. వీరితో పాటుగా నిర్వహించిన ఓపెన్ మైక్ సెషన్ లో సరిగమప విజేతలు, గాయకులు వాగ్దేవి, శశాంక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ విద్యార్థులను అభినందించారు.

ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

కుత్బుల్లాపూర్: ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నాగేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతులను మెరుగు పరచడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ఈ నెల 26న ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అనుమతులు లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టును భర్తీ చేయాలనే డిమాండ్లతో బంద్ చేపడుతున్నామన్నారు. సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మృత్యుంజయ పాల్గొన్నారు.

వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



కుత్బుల్లాపూర్: వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్ ప్రధాన రోడ్డు మట్టితో నిండిపోయింది. సమీపంలోని నాలాలో చెత్త పేరుకుపోవడంతో స్థానికులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సమాచారం అందడంతో శనివారం ఆయా ప్రాంతాల్లో పర్యటించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. బీజేపీ నాయకులు మల్లేష్, శీను, నాగేంద్ర, యాదగిరి, మల్లేష్, వినయ్, శ్రవణ్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

బీజేపీ కరపత్రాల పంపిణీ

నిజాంపేట్: మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్‌లో బీజేపీ నాయకులు గడపగడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్రానికి కేటాయించిన నిధుల వివరాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరిచి తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రవి యాదవ్, పార్లమెంటరీ మీడియా సెల్ కో కన్వీనర్ సుమన్ రావు, ఈసీ మెంబర్ సతీష్‌కృష్ణ, సీనియర్ నాయకులు రవికుమార్, సందీప్ యాదవ్, రాఘవేంద్ర ఉన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



దుండిగల్: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని రిటైర్డ్ అటవీ శాఖ ముఖ్య అధికారి రఘువీర్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని శిఖర స్కూల్‌లో 2023–24 విద్యా సంవత్సర నూతన విద్యార్థి మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘువీర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని సూచించారు. స్కూల్ ప్రిన్సిపాల్ హేమలత మాట్లాడుతూ విద్యార్థులకు చదువు పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోకిరీల ఆగడాలు.. మందుబాబుల గొడవలు

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఆస్‌బెస్టాస్ కాలనీ పార్కు
- మద్యం మత్తులో తరచూ ఘర్షణలు
- పట్టించుకోని అధికారులు
- నిఘా ఏర్పాటు చేయాలని స్థానికుల వినతి





ఆస్‌బెస్టాస్ కాలనీ పార్కులో మద్యం సీసాలు, గంజాయి చాక్లెట్ కవర్, పార్కింగ్ చేసిన వాహనాలు

అల్విన్‌కాలనీ: ఆస్‌బెస్టాస్ కాలనీ పార్కు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. నిత్యం ఈ పార్కు ఆవరణలో పోకిరీలు, మందుబాబులు, సిగరెట్లు, గంజాయి సేవిస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారు. ప్రతి రోజూ పార్కులో గొడవలు జరుగుతున్నాయి. ఒక్కోసారి పంతాలకు పోయి శత్రుత్వం పెంచుకుని హత్యలకు దారితీస్తోంది. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీ, బిర్లా కల్యాణ మండపం వెనుక వీధిలోని పార్కు మైదానంలో ఉదయం, సాయంత్రం వేళల్లో పోకిరీలు తిష్టవేసి అటుగా వెళ్లే వారిపై కామెంట్లు చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాదాపు ఎకరానికి పైగా ఉండే ఈ స్థలాన్ని రెండేళ్ల క్రితం పార్కుగా అభివృద్ధి చేసి, మౌలిక వసతులు కల్పించి స్థానికులకు ఉపయోగపడేలా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా సంబంధిత అధికారులు పార్కు చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసి వదిలివేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ పార్కు స్థలంలో మొక్కలు నాటి వదిలేయడంతో అవి ఎండిపోయి, పశువులకు ఆహారంగా మారాయి. ఈ పార్కు ఆలనా పాలనా కరువై మందుబాబులకు అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కుకు గోడలు కూడా ఎత్తుగా లేకపోవటంతో అటు వైపు వెళ్లాలంటేనే మహిళలు భయపడుతున్నారు. ఈ స్థలంలో లైట్లు లేకపోవటంతో చీకటిగా ఉండటంతో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందన్నారు. పార్కుకు వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయకపోవటంతో ఎవరికి వారే ఈ స్థలంలో కార్లు, ఆటోలు, టిప్పర్లు తదితర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం పార్కు సమీపంలోని కాలనీకి చెందిన యువకులు మద్యం మత్తులో పట్టపగలే పరస్పర దాడులకు పాల్పడటంతో ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. అంతేగాక పలువురు యువకులు గంజాయి, మత్తుపానీయాలకు అలవాటు పడి చేతులు, గొంతు, శరీరంపై కోసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పార్కును అభివృద్ధి చేయాలని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోకిరీలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



ఇంద్రానగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తదితరులు

బాలానగర్: నియోజకవర్గ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి రూ. 2.46 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా ఇంద్రానగర్‌లో రూ.50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో భవిష్యత్‌లో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నారన్నారు. రోడ్డు మరమ్మతు పనులను చేపడుతున్నామని, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు హైదరాబాద్ మహా నగరం నివాస యోగ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, నాయకులు వెంకట్‌రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న న్యాయవాది బీవీ శేషగిరి తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి కోర్టులో న్యాయవాదులకు శనివారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజికవేత్త, న్యాయవాది బీవీ శేషగిరి మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం ద్వారా సమాజంలోని ప్రతి ఒక్క సామాన్యులు వారికి కావాల్సిన సమాచారం పొందవచ్చన్నారు. ఈ చట్టం అమలుతొ పబ్లిక్ సర్వెంట్స్‌తో బాధ్యతతో వ్యవహరిస్తున్నారన్నారు. కోర్టులు కూడా సమాచార హక్కు చట్టం పరిధిలోకే వస్తాయన్నారు. సమాచారం కోరిన వ్యక్తికి 30 రోజుల్లో సమాచారం అందించాల్సిన బాధ్యత సదరు కార్యాలయంలోని సమాచార అధికారిపై ఉంటుందన్నారు. లేని పక్షంలో సమాచారశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుందన్నారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి. గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్, ఉపాధ్యక్షుడు మల్లేష్, లైబ్రరీ సెక్రటరి ఎస్. హర్షవర్ధన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు జోత్స్నా దేవి, చంద్రశేఖర్, గోపాల్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

మోసాలతోనే బీఆర్‌ఎస్ పాలన



విజయశాంతికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నాయకులు

మూసాపేట: ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో పదేళ్లుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మాజీ ఎంపీ విజయశాంతి అన్నారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె మూసాపేట డివిజన్ భరత్‌నగర్ కాలనీలో పర్యటించారు. అంతకు ముందు బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో విజయశాంతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమెతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పాదయాత్ర అనంతరం ఆమె మాట్లాడుతూ దశాబ్ది కాలంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ అధికారాన్ని అనుభవిస్తుందన్నారు. రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన నడుస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌యస్‌ను ఓడించి నయా నిజాం పాలనకు అంతం పలకాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అత్యధిక మెజార్టీతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు చేయడం కాదని, నిజమైన అభివృద్ధి జరిగితే ప్రజలే పండుగ చేసుకుంటారన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని ఆమె ర్కొన్నారు. కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజు, సూర్యరావు అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, డివిజన్ అధ్యక్షుడు మనోహర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, విజయభవాని, జిల్లా ప్రధాన కార్యదర్శి తూము శైలేష్, మల్లేష్‌గౌడ్, సాయి, అభిలాష్, జానకి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విజయశాంతికి జన్మదిన శుభాకాంక్షలు...

మోతీనగర్: మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి పుట్టినరోజు సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు శనివారం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి అంకిత్‌సింగ్, వివేకానందనగర్ బూత్ అధ్యక్షుడు రామకృష్ణ, బీజేపీ నాయకుడు వెంకటరెడ్డి ఉన్నారు.



విజయశాంతికి శుభాకాంక్షలు తెలుపుతున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు

జులై 2న రాజీవ్ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్



పోస్టర్‌ను ఆవిష్కరించిన గొట్టిముక్కల వెంగళరావు, తదితరులు

కూకట్‌పల్లి: ఎన్‌ఎస్‌యూఐ స్టేట్ జనరల్ సెక్రటరీ సయిద్ మిస్బా ఆధ్వర్యంలో పీజీఆర్ కళాశాల, ఎన్ఆర్ఐ కళాశాలల్లో జులై 2న రాజీవ్ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించనున్నట్లు మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు తెలిపారు. శనివారం ఆయన కాలేజీలో జరిగిన కార్యక్రమంలో క్విజ్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొని ఆకర్షణీయమైన బహుమతులు అందుకోవాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ క్రాంతి కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్ర, మేకల రమేష్, అక్తర్, గణేష్, బండారి ప్రవీణ్ గౌడ్, వంశీ వర్ధన్, నిఖిల్, సాయి తేజ, సాయి మణికంఠ, గౌతమ్, ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శేషాద్రినగర్‌కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులతో తన నివాసంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషాద్రినగర్‌లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అపార్టుమెంట్ వాసులకు ఏవైనా సమస్యలుఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. దశలవారీగా ఇప్పటికే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

లో ప్రెషర్ సమస్యను పరిష్కరిస్తా



అంబేడ్కర్‌నగర్‌లో పర్యటిస్తున్న తూము శ్రావణ్‌కుమార్

మూసాపేట: మూసాపేట అంబేడ్కర్ నగర్‌లో నెలకొన్న వాటర్ ప్రెషర్ సమస్య పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటామని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన అంబేడ్కర్‌నగర్‌లో పర్యటించి సమస్యను స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సలోమి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కర్క రవీందర్, లావణ్య, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

కేపీహెచ్‌బీని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా



పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో కేపీహెచ్‌బీ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎంఆర్ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి విశ్వంభరా కాలనీ శ్రీల పార్కు ప్రైడ్ వరకు, శిల్ప కాలనీ బుద్ధ వర్టెక్స్, గోపాల్‌నగర్ కాలనీల్లో పర్యటించారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించాలన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని రాబోయే రోజుల్లో కేపీహెచ్‌బీ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులుకృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, పాతూరి గోపీ, వెంకటరెడ్డి, హేమ, భారతి, రమాదేవి, కాంతమ్మ, లత అధికారులు డీఈ ఆనంద్, ఏఈ సాయిప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాల్మన్, ఎస్ఆర్‌పి శ్రీనివాస్, వీధిలైట్లు పుల్లారావు, ఎంటమాలజీ మహేందర్‌రెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు



ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న మాధవరం కాంతారావు తదితరులు

మోతీనగర్: కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే రాష్ట్రంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాలో భాగంగా శనివారం ఆయన అల్లాపూర్ డివిజన్ తులసీనగర్‌లో పర్యటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉన్నదన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మొత్తం తమ ఘనతే అన్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయుష్మాన్‌భారత్ పథకం ద్వారా పేదలకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, తులసినగర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జి అంకిత్ సింగ్, ఉపాధ్యక్షుడు కృష్ణ శర్మ, సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన సేవలు అందించాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: బస్తీ దవాఖానాల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానా యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలోని బస్తీ దవాఖానాల్లో ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు కొన్ని చోట్ల మరుగుదొడ్లు, మంచినీరు తదితర సమస్యలు ఉన్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలకు అండగా ఉండేందుకు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఎక్కడికక్కడ ఆసుపత్రులు నిర్మిస్తూ భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా భరోసా కల్పిస్తున్నారపాని తెలిరు. కేపీహెచ్‌బీలోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. పల్లె, బస్తీ దవాఖానాలను ప్రజలు ఉపయోగించుకోవాలని, వైద్యులు కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ చందర్, వైద్యులు పాల్గొన్నారు.

కళాసిల్క్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన



కళాసిల్క్ ఎగ్జిబిషన్‌లో వినియోగదారుల సందడి

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో హాలులో ఏర్పాటు చేసిన కళాసిల్క్ చేనేత హస్తకళా ప్రదర్శనకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకులు వినోద్ జైన్ తెలిపారు. ఈ మేళాలో చేనేత కళాకారులు స్వయంగా తయారు చేసిన చేనేత వస్త్రాలు ధర్మవరం, వెంకటగిరి, ఉపాడ, మంగళగిరి, అస్సాం చీరలు, ఎంబ్రాయిడరీ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, కర్ణాటక ఫ్యాషన్ డిజైన్, చందేరి, మహేశ్వరి, రాజస్థాన్, భగల్పూర్ సిల్క్ వంటివి అందుబాటులో ఉన్నాయన్నారు. హర్యానా బెడ్ షీట్స్, కుషన్ లక్నో కుర్తా డ్రెస్ మెటీరియల్స్, డోర్ కర్టన్స్, వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయన్నారు ఉదయం 10 గంటల నుంచి ఈ ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అన్ని రకాల క్రెడిట్ కార్డులపై కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని మోతీనగర్ పరిసర ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాస కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్‌ఎంసీ అధికారులతో స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్‌నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. కాలనీలు, బస్తీల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, నాయకులు దామోదర్‌రెడ్డి, పోతుల రాజేందర్, కాలనీ వాసులు నవీన్, ధర్మారెడ్డి, వేణుగోపాల్ రాజు, పవన్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు తదితరులు

క్లుప్తంగా

ఆకట్టుకున్న సంగీత ప్రతిభ...



సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన సంగీత శిక్షణా సంస్థ ముజిగల్ అకాడమీ నిర్వహిస్తున్న సంగీత దినోత్సవ వేడుకలు శనివారంతో ముగిశాయి. కూకట్‌పల్లిలోని అకాడమీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా పలువురు టీనేజర్లు పాల్గొని తమదైన శైలిలో విభిన్న రకాల వాయిద్య పరికరాలను పలికించడంతో పాటు పాటలు పాడారు. కార్యక్రమానికి హాజరైన సినీ నేపథ్య గాయకులు సాయి శ్రీ చరణ్, సాయి వల్లి శివాని వారితో కలిసి పాడి సందడి చేశారు. వీరితో పాటుగా నిర్వహించిన ఓపెన్ మైక్ సెషన్ లో సరిగమప విజేతలు, గాయకులు వాగ్దేవి, శశాంక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ విద్యార్థులను అభినందించారు.

ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

కుత్బుల్లాపూర్: ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నాగేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతులను మెరుగు పరచడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ఈ నెల 26న ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అనుమతులు లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టును భర్తీ చేయాలనే డిమాండ్లతో బంద్ చేపడుతున్నామన్నారు. సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మృత్యుంజయ పాల్గొన్నారు.

వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



కుత్బుల్లాపూర్: వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్ ప్రధాన రోడ్డు మట్టితో నిండిపోయింది. సమీపంలోని నాలాలో చెత్త పేరుకుపోవడంతో స్థానికులు దుర్గంధంతో ఇబ్బందులు పడతున్నారు. దీనిపై సమాచారం అందడంతో శనివారం ఆయా ప్రాంతాల్లో పర్యటించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. బీజేపీ నాయకులు మల్లేష్, శీను, నాగేంద్ర, యాదగిరి, మల్లేష్, వినయ్, శ్రవణ్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

బీజేపీ కరపత్రాల పంపిణీ

నిజాంపేట్: మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్‌లో బీజేపీ నాయకులు గడపగడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్రానికి కేటాయించిన నిధుల వివరాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరిచి తెలంగాణాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రవి యాదవ్, పార్లమెంటరీ మీడియా సెల్ కో కన్వీనర్ సుమన్ రావు, ఈసీ మెంబర్ సతీష్‌కృష్ణ, సీనియర్ నాయకులు రవికుమార్, సందీప్ యాదవ్, రాఘవేంద్ర ఉన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



దుండిగల్: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని రిటైర్డ్ అటవీ శాఖ ముఖ్య అధికారి రఘువీర్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని శిఖర స్కూల్‌లో 2023–24 విద్యా సంవత్సర నూతన విద్యార్థి మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘువీర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని సూచించారు. స్కూల్ ప్రిన్సిపాల్ హేమలత మాట్లాడుతూ విద్యార్థులకు చదువు పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోకిరీల ఆగడాలు.. మందుబాబుల గొడవలు

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఆస్‌బెస్టాస్ కాలనీ పార్కు
- మద్యం మత్తులో తరచూ ఘర్షణలు
- పట్టించుకోని అధికారులు
- నిఘా ఏర్పాటు చేయాలని స్థానికుల వినతి



ఆస్‌బెస్టాస్ కాలనీ పార్కులో మద్యం సీసాలు, గంజాయి చాక్‌లెట్ కవర్, పార్కింగ్ చేసిన వాహనాలు



అల్విన్‌కాలనీ: ఆస్‌బెస్టాస్ కాలనీ పార్కు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. నిత్యం ఈ పార్కు ఆవరణలో పోకిరీలు, మందుబాబులు, సిగరెట్లు, గంజాయి సేవిస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారు. ప్రతి రోజూ పార్కులో గొడవలు జరుగుతున్నాయి. ఒక్కోసారి పంతాలకు పోయి శత్రుత్వం పెంచుకుని హత్యలకు దారితీస్తోంది. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీ, బిర్లా కల్యాణ మండపం వెనుక వీధిలోని పార్కు మైదానంలో ఉదయం, సాయంత్రం వేళల్లో పోకిరీలు తిష్టవేసి అటుగా వెళ్లే వారిపై కామెంట్లు చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాదాపు ఎకరానికి పైగా ఉండే ఈ స్థలాన్ని రెండేళ్ల క్రితం పార్కుగా అభివృద్ధి చేసి, మౌలిక వసతులు కల్పించి స్థానికులకు ఉపయోగపడేలా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా సంబంధిత అధికారులు పార్కు చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసి వదిలివేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ పార్కు స్థలంలో మొక్కలు నాటి వదిలేయడంతో అవి ఎండిపోయి, పశువులకు ఆహారంగా మారాయి. ఈ పార్కు ఆలనా పాలనా కరువై మందుబాబులకు అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కుకు గోడలు కూడా ఎత్తుగా లేకపోవటంతో అటు వైపు వెళ్లాలంటేనే మహిళలు భయపడుతున్నారు. ఈ స్థలంలో లైట్లు లేకపోవటంతో చీకటిగా ఉండటంతో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందన్నారు. పార్కుకు వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయకపోవటంతో ఎవరికి వారే ఈ స్థలంలో కార్లు, ఆటోలు, టిప్పర్లు తదితర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం పార్కు సమీపంలోని కాలనీకి చెందిన యువకులు మద్యం మత్తులో పట్టపగలే పరస్పర దాడులకు పాల్పడటంతో ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. అంతేగాక పలువురు యువకులు గంజాయి, మత్తుపానీయాలకు అలవాటు పడి చేతులు, గొంతు, శరీరంపై కోసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పార్కును అభివృద్ధి చేయాలని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోకిరీలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



ఇంద్రానగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తదితరులు

బాలానగర్: నియోజకవర్గ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి రూ.2.46 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా ఇంద్రానగర్‌లో రూ.50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో భవిష్యత్‌లో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నారన్నారు. రోడ్డు మరమ్మతు పనులను చేపడుతున్నామని, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు హైదరాబాద్ మహా నగరం నివాస యోగ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, నాయకులు వెంకట్‌రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జులై 2న రాజీవ్ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్



పోస్టర్‌ను ఆవిష్కరించిన గొట్టిముక్కల వెంగళరావు, తదితరులు

కూకట్‌పల్లి: ఎన్ఎస్‌యూఐ స్టేట్ జనరల్ సెక్రటరీ సయిద్ మిస్బా ఆధ్వర్యంలో పీజీఆర్ కళాశాల, ఎన్ఆర్ఐ కళాశాలల్లో జులై 2న రాజీవ్ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించనున్నట్లు మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు తెలిపారు. శనివారం ఆయన కాలేజీలో జరిగిన కార్యక్రమంలో క్విజ్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొని ఆకర్షణీయమైన బహుమతులు అందుకోవాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ క్రాంతి కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్ర, మేకల రమేష్, అక్తర్, గణేష్, బండారి ప్రవీణ్ గౌడ్, వంశీ వర్ధన్, నిఖిల్, సాయి తేజ, సాయి మణికంఠ, గౌతమ్, ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శేషాద్రినగర్‌కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులతో తన నివాసంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషాద్రినగర్‌లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అపార్టుమెంట్ వాసులకు ఏవైనా సమస్యలుఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. దశలవారీగా ఇప్పటికే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

లో ప్రెషర్ సమస్యను పరిష్కరిస్తా



అంబేద్కర్‌నగర్‌లో పర్యటిస్తున్న తూము శ్రావణ్‌కుమార్

మూసాపేట: మూసాపేట అంబేద్కర్ నగర్‌లో నెలకొన్న వాటర్ ప్రెషర్ సమస్య పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటామని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన అంబేద్కర్‌నగర్‌లో పర్యటించి సమస్యను స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సలోమి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్క రవీందర్, లావణ్య, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న న్యాయవాది బీవీ శేషగిరి తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి కోర్టులో న్యాయవాదులకు శనివారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజికవేత్త, న్యాయవాది బీవీ శేషగిరి మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం ద్వారా సమాజంలోని ప్రతి ఒక్క సామాన్యులు వారికి కావాల్సిన సమాచారం పొందవచ్చన్నారు. ఈ చట్టం అమలుతొ పబ్లిక్ సర్వెంట్స్‌తో బాధ్యతతో వ్యవహరిస్తున్నారన్నారు. కోర్టులు కూడా సమాచార హక్కు చట్టం పరిధిలోకే వస్తాయన్నారు. సమాచారం కోరిన వ్యక్తికి 30 రోజుల్లో సమాచారం అందించాల్సిన బాధ్యత సదరు కార్యాలయంలోని సమాచార అధికారిపై ఉంటుందన్నారు. లేని పక్షంలో సమాచారశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుందన్నారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి. గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్, ఉపాధ్యక్షుడు మల్లేష్, లైబ్రరీ సెక్రటరి ఎస్. హర్షవర్ధన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు జోత్స్నా దేవి, చంద్రశేఖర్, గోపాల్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

మోసాలతోనే బీఆర్ఎస్ పాలన



విజయశాంతికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నాయకులు

మూసాపేట: ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో పదేళ్లుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మాజీ ఎంపీ విజయశాంతి అన్నారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె మూసాపేట డివిజన్ భరత్‌నగర్ కాలనీలో పర్యటించారు. అంతకు ముందు బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో విజయశాంతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమెతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పాదయాత్ర అనంతరం ఆమె మాట్లాడుతూ దశాబ్ది కాలంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ అధికారాన్ని అనుభవిస్తుందన్నారు. రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన నడుస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌యస్‌ను ఓడించి నయా నిజాం పాలనకు అంతం పలకాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అత్యధిక మెజార్టీతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు చేయడం కాదని, నిజమైన అభివృద్ధి జరిగితే ప్రజలే పండుగ చేసుకుంటారన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని ఆమె ఖండించారు. కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజు, సూర్యారావు అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, డివిజన్ అధ్యక్షుడు మనోహర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, విజయభవాని, జిల్లా ప్రధాన కార్యదర్శి తూము శైలేష్, మల్లేష్‌గౌడ్, సాయి, అభిలాష్, జానకి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విజయశాంతికి జన్మదిన శుభాకాంక్షలు...

మోతీనగర్: మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి పుట్టినరోజు సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు శనివారం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి అంకిత్‌సింగ్, వివేకానందనగర్ బూత్ అధ్యక్షుడు రామకృష్ణ, బీజేపీ నాయకుడు వెంకటరెడ్డి ఉన్నారు.



విజయశాంతికి శుభాకాంక్షలు తెలుపుతున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు

కేపీహెచ్‌బీని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా



పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో కేపీహెచ్‌బీ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి విశ్వంభరా కాలనీ శ్రీల పార్కు ప్రైడ్ వరకు, శిల్ప కాలనీ బుద్ధ వర్టెక్స్, గోపాల్‌నగర్ కాలనీల్లో పర్యటించారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించాలన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని రాబోయే రోజుల్లో కేపీహెచ్‌బీ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులుకృష్ణారెడ్డి, సురేష్‌రెడ్డి, పాతూరి గోపీ, వెంకటరెడ్డి, హేమ, భారతి, రమాదేవి, కాంతమ్మ, లత అధికారులు డీఈ ఆనంద్, ఏఈ సాయిప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాల్మన్, ఎస్ఆర్‌పి శ్రీనివాస్, వీధిలైట్లు పుల్లారావు, ఎంటమాలజీ మహేందర్‌రెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు



ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న మాధవరం కాంతారావు తదితరులు

మోతీనగర్: కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమాలో భాగంగా శనివారం ఆయన అల్లాపూర్ డివిజన్ తులసీనగర్‌లో పర్యటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉన్నదన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మొత్తం తమ ఘనతే అన్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయుష్మాన్‌భారత్ పథకం ద్వారా పేదలకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, తులసినగర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జి అంకిత్ సింగ్, ఉపాధ్యక్షుడు కృష్ణ శర్మ, సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన సేవలు అందించాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: బస్తీ దవాఖానాల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానా యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలోని బస్తీ దవాఖానాల్లో ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు కొన్ని చోట్ల మరుగుదొడ్లు, మంచినీరు తదితర సమస్యలు ఉన్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలకు అండగా ఉండేందుకు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఎక్కడికక్కడ ఆసుపత్రులు నిర్మిస్తూ భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా భరోసా కల్పిస్తున్నారపాని తెలిరు. కేపీహెచ్‌బీలోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. పల్లె, బస్తీ దవాఖానాలను ప్రజలు ఉపయోగించుకోవాలని, వైద్యులు కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ చందర్, వైద్యులు పాల్గొన్నారు.

కళాసిల్క్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన



కళాసిల్క్ ఎగ్జిబిషన్‌లో వినియోగదారుల సందడి

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో హాలులో ఏర్పాటు చేసిన కళాసిల్క్ చేనేత హస్తకళా ప్రదర్శనకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకులు వినోద్ జైన్ తెలిపారు. ఈ మేళాలో చేనేత కళాకారులు స్వయంగా తయారు చేసిన చేనేత వస్త్రాలు ధర్మవరం, వెంకటగిరి, ఉపాడ, మంగళగిరి, అస్సాం చీరలు, ఎంబ్రాయిడరీ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, కర్ణాటక ఫ్యాషన్ డిజైన్, చందేరి, మహేశ్వరి, రాజస్థాన్, భగల్పూర్ సిల్క్ వంటివి అందుబాటులో ఉన్నాయన్నారు. హర్యానా బెడ్ షీట్స్, కుషన్ లక్నో కుర్తా డ్రెస్ మెటీరియల్స్, డోర్ కర్టన్స్, వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయన్నారు ఉదయం 10 గంటల నుంచి ఈ ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అన్ని రకాల క్రెడిట్ కార్డులపై కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని మోతీనగర్ పరిసర ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాస కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ అధికారులతో స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్‌నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. కాలనీలు, బస్తీల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, నాయకులు దామోదర్‌రెడ్డి, పోతుల రాజేందర్, కాలనీ వాసులు నవీన్, ధర్మారెడ్డి, వేణుగోపాల్ రాజు, పవన్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు తదితరులు